చీకట్లో మోడల్ స్కూల్..

- 15రోజులుగా నిలిచిన విద్యుత్ సరఫరా
- ఇబ్బందులు పడుతున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



అనంతారం మోడల్ స్కూల్

మహబూబాబాద్ అర్బన్: కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మోడల్ స్కూల్‌లు 2013 సంవత్సరంలో ఇంగ్లిష్ మీడియంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి ప్రారంభించింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం మోడల్‌స్కూల్‌కు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ట్రాన్స్‌ఫార్మర్ పేలి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో 15రోజులుగా మోడల్ స్కూల్‌లో తరగతి గదుల్లో, స్టాఫ్ రూముల్లో, ప్రిన్సిపాల్ గదిలో ఫ్యాన్లు తిరగక, లైట్లు రాక విద్యార్థులు, ఉపాధ్యాయులు చీకట్లో ఉక్కపోతతో, దోమలు, ఈగలతో మగ్గుతున్నారు. అదేవిధంగా స్కూల్‌లో డిజిటల్ తరగతులు విద్యుత్ లేక జరగడం లేదు. స్కూల్ వెనక భాగంలోనే విద్యుత్ సబ్‌స్టేషన్ ఉంది. దీనిపై స్కూల్ ప్రిన్సిపాల్ విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశాడు. అదేవిధంగా స్కూల్ భవనం మొత్తం విద్యుత్ వైర్లు కూడా ఫెయిల్ అయినట్లు ఉపాధ్యాయులు తెలుపుతున్నారు. స్కూల్ ప్రహరీ వెనుకవైపు, హాస్టల్‌కు ముందు భాగాన కూలిపోయింది. రాత్రి దొంగలు పడే అవకాశం ఉంటుందని ఉపాధ్యాయులు, విద్యార్థులు తెలుపుతున్నారు. ఇప్పటికైన జిల్లా విద్యాశాఖ, మోడల్ స్కూల్ డైరెక్టర్లు, అధికారులు స్పందించి స్కూల్‌కు విద్యుత్ అందించాలని, విద్యార్థుల డిజిటల్ తరగతుల చదువులకు విద్యుత్ వెలుగులు నింపాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

క్లుప్తంగా

పీఆర్టీయూ మండల కమిటీ ఎన్నిక



చిన్నగూడూరు: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పీఆర్టీయూ మండల కమిటీని బుధవారం ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు సంక బద్రినారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి తెలిపారు. మండల అధ్యక్షుడిగా జి.సతీష్, ప్రధాన కార్యదర్శిగా రాచకొండ ఉపేందర్, అసోసియేట్ అధ్యక్షుడిగా ఎస్.అంజయ్య, మహిళా ఉపాధ్యక్షురాలిగా ఎం.శ్రావణి, కార్యదర్శిగా సీహెచ్.వీరస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

లడ్డూ @ రూ.75వేలు



గార్ల: గార్లలోని జీవంజీపల్లిలో ప్రతిష్ఠించిన గణనాథుడి లడ్డూను వేలంపాటలో రూ.75,000లకు రావూరి ప్రశాంత్, కుమారస్వామి, రాజశేఖర్, నరేష్ దక్కించుకున్నారు.

అలరించిన 'రైతాంగ సాయుధ పోరాట' నాటిక



నెహ్రూసెంటర్: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో బుధవారం ప్రదర్శించిన నాటిక పలువురిని అలరించింది.

కనీస వేతనం ఇవ్వడంలో విఫలం

నెహ్రూసెంటర్: సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం అన్నారు. జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ.. కార్మికులు చాలీచాలని వేతనాలతో బతుకులు వెళ్లదీస్తున్నారని, కనీస వేతనాన్ని అందించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని పేర్కొన్నారు. సెప్టెంబర్ 23న భారత కార్మిక వర్గం బ్లాక్‌డేగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి, బిల్లకంటి సూర్యం, జక్కుల యాకయ్య, సంపత్, శ్రీరాం పుల్లయ్య, మంగళపల్లి ప్రసాద్ పాల్గొన్నారు.

జయప్రదం చేయాలి

తొర్రూరు రూరల్: ఈనెల 28న పట్టణంలో నిర్వహించనున్న జాతీయ కార్మిక సంఘం (ఏఐటీయూసీ) జిల్లా శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు అజయ్‌సారథిరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో జిల్లా శిక్షణ తరగతులకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు భిక్షపతి, నవీన్, మహేందర్, ఎల్లయ్య, అనిల్ పాల్గొన్నారు.

పరిహారం అందించాలి



నెల్లికుదురు: వరద బాధితులకు నష్టపరిహారం ఇవ్వడం లేదని తహసీల్ కార్యాలయం ముందు బాధితులు బుధవారం నిరసన తెలిపి డిప్యూటీ తహసీల్దార్ తరంగిణికి వినతిపత్రం అందించారు. గ్రామంలో మొత్తం 400వందల కుటుంబాలు వరదలతో తీవ్రంగా నష్టపోయామన్నారు. కేవలం చెరువు చుట్టూ ఉన్న వారికి మాత్రమే పరిహారం అందించి గ్రామంలో ఇతర కుటుంబాల బాధితులకు పరిహారం అందించకపోవడం దారుణం అన్నారు. గ్రామంలో ఇళ్లు, పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయిన వారందరికీ పరిహారం అందించాలని అధికారులను కోరారు.

భక్తిశ్రద్ధలతో పెద్దల పండుగ



మహబూబాబాద్ రూరల్: ఆదివాసీ పెద్దల పండుగను పట్టణంలో గిరిజనులు భక్తిశ్రద్ధలతో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఆదివాసీలు సంస్కృతి, సంప్రదాయాల ప్రకారం జరుపుకునే పెద్దల పండుగకు ఉన్న ప్రాముఖ్యతను గుర్తించి ఆదివాసీలు తమ కులదైవానికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

కేంద్రం స్పందించకపోవడం దారుణం


గూడూరు: మాట్లాడుతున్న కత్తి స్వామి

గూడూరు: కాంగ్రెస్ నేతలు తలుచుకుంటే ఢిల్లీ నుంచి బీజేపీ నేత తన్వీందర్‌సింగ్‌ను తరిమికొడతారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీపై బీజేపీ నేత తన్వీందర్‌సింగ్ చేసిన వ్యాఖ్యలపై ధ్వజమెత్తారు. ఒక పార్లమెంట్ ప్రతిపక్ష నేతను అధికార పార్టీ నేత ఇష్టానుసారంగా మాట్లాడితే కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూనావత్ రమేష్‌నాయక్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు నూనావత్ రాధ, నాయకులు యాకూబ్‌పాష, మాధవపెద్ది అమరేందర్‌రెడ్డి, రాజిరెడ్డి, కన్నబోయిన వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ జోలికొస్తే బీజేపీ పార్టీకి ఉనికి లేకుండా చేస్తామని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమరాజశేఖర్ హెచ్చరించాడు. బుధవారం డివిజన్ కేంద్రంలో దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ రామచంద్రయ్య, వైస్ సురేందర్‌రెడ్డి, నాయకులు నరేందర్‌రెడ్డి, అచ్చిరెడ్డి, మల్లేశంగౌడ్, వెంకటాచారి పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్‌పై చర్య తీసుకోవాలని వినతి


అధికారికి వినతిపత్రం ఇస్తున్న శశికుమార్

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని మైనార్టీ బాలుర గురుకుల ప్రిన్సిపాల్‌పై చర్య తీసుకోవాలని బహుజన స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ మంద శశికుమార్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని మైనార్టీ శాఖ కార్యాలయంలో జిల్లా అధికారి బి.శ్రీనివాస్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా శశికుమార్ మాట్లాడుతూ.. గురుకుల పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ, మైనార్టీ అర్బన్ సీట్లు ప్రిన్సిపాల్ తన ఇష్టానుసారంగా భర్తీ చేశారన్నారు. ప్రిన్సిపాల్‌పై పూర్తి విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుప్పెల్లి అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయాలి


వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

నెహ్రూసెంటర్: తెలంగాణ రాష్ట్ర ఆటో, క్యాబ్ ప్రైవేట్ మోటార్ డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మూడో మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయం వద్ద బుధవారం మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. సెప్టెంబర్ 22, 23 తేదీలలో కొత్తగూడెంలో మహాసభలను జరుగనున్నాయని తెలిపారు. అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ఉద్యోగ భద్రత, జీవన భృతి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మంద శంకర్, వెలుగు శ్రావన్, భయ్యా శ్రీను, విజయ్, సాయి, సిరి, పూల్‌సింగ్, బ్రహ్మచారి, రవి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాలి


మాట్లాడుతున్న శ్రీశైలం

గూడూరు: నూతన జాతీయ విద్యావిధానం అమలులో రాష్ట్ర ప్రభుత్వం మార్పులపై ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చుంచు శ్రీశైలం డిమాండ్ చేశారు. మండలంలోని బొద్దుగొండ, కొల్లాపురం, అప్పరాజ్‌పల్లి, దామరవంచ, నాయక్‌పల్లి, తీగలవేణి, బొల్లెపల్లి, అయోధ్యపురం పాఠశాలలో బుధవారం ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో భాగంగా సీపీఎస్‌ను రద్దు చేయాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలు, బిల్లులను విడుదల చేయాలని, కేజీబీవీ టీచర్లను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. కార్యక్రమంలో విష్ణువర్ధన్, మహబూబ్ అలీ, సోమ రవి, నర్సయ్య, ఆదినారాయణ, ఉదయ్, కిరణ్, కార్తీక్ పాల్గొన్నారు.

ఆడపిల్లలపై వివక్ష చూపొద్దు


మాట్లాడుతున్న అరుణ

మరిపెడ/మరిపెడ రూరల్: సమాజంలో ఆడపిల్లలపై వివక్ష చూపొద్దని, మగపిల్లలతో సమానంగా పెంచడంతోపాటు చదివించాలని జిల్లా మహిళా సాధికారత కేంద్రం జనరల్ స్పెషలిస్టు నలమాస అరుణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మహాత్మాగాంధీ జ్యోతి బాపులే గురుకుల పాఠశాలలో మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావోపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాల్య వివాహాలు, పిల్లల అక్రమ రవాణా, పోక్సోచట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనిత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మీ, సాధికారిత కేంద్రం సిబ్బంది సౌజన్య, సంధ్యారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.


పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం


గూడూరు: అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్

గూడూరు: పోషకాహారంతో ఆరోగ్యంగా ఉంటామని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయకుమారి అన్నారు. మండలంలోని అయోధ్యపురం ఐసీడీఎస్ ప్రాజెక్టు సెక్టార్‌లోని అంగన్‌వాడీ కేంద్రాలలో బుధవారం పోషణ మాసోత్సవంపై అవగాహన కల్పించారు.

మరిపెడ రూరల్: సంపూర్ణ ఆరోగ్య రక్షణే అంగన్‌వాడీ కేంద్రాల లక్ష్యమని ఎల్లంపేట సెక్టార్ అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఉష అన్నారు. మండలంలోని ఎల్లంపేట అంగన్‌వాడీ కేంద్రం-3లో బుధవారం పోషణ్ అభియాన్ మాసోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విజయకుమారి, నవనీత, శ్రీమతి, జ్యోతి పాల్గొన్నారు.

నేడు 'భూ న్యాయ శిబిరం'



పెద్దవంగర: మండలంలోని చిన్నవంగర గ్రామంలో ఈనెల 19న (నేడు) 'భూ న్యాయ శిబిరం' భూమి హక్కుల పరీక్షల కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు లీఫ్స్ సంస్థ సలహాదారులు కరుణాకర్ దేశాయ్ బుధవారం తెలిపారు. భూ సమస్యలు సృష్టించిన ధరణి పోర్టల్‌ను రద్దు చేసి దాని స్థానంలో భూమాతను తీసుకువస్తామని కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. అందులో భాగంగా లీఫ్ సంస్థ రంగారెడ్డి జిల్లా యాచారం మండలాన్ని దత్తత తీసుకొని పది గ్రామాల్లో భూన్యాయ శిబిరాలను ఏర్పాటు చేసింది. చిన్నవంగర, బొమ్మకల్లు గ్రామాల్లో భూసమస్యలు గుర్తించి, రెవెన్యూ రికార్డులను పరిశీలించి ప్రభుత్వానికి నివేదికలు అందజేయనున్నట్లు తెలిపారు. జనగామ జిల్లా పాలకుర్తి మండల పరిధిలోని బొమ్మెర, సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలంలో వెంపటి, నాగారం, ఫణిగిరి గ్రామాల్లో భూన్యాయ శిబిరాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిబిరానికి లీఫ్స్ అధ్యక్షుడు భూమి సునీల్ కుమార్, వ్యవసాయ సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, తెలంగాణ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేశ్‌రెడ్డి, తదితరులు హాజరుకానున్నట్లు కరుణాకర్ దేశాయ్ తెలిపారు.

దూషిస్తున్నారని ఫిర్యాదు

మహబూబాబాద్: డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని, విచారణ చేసి చర్యలు తీసుకోవాలని శ్రీనిధి క్రెడిట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ అసిస్టెంట్ మేనేజర్ ధరావత్ తారాబాయి బుధవారం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈనెల 18న జరిగిన సమావేశంలో అందరి సమక్షంలో అవమానించే విధంగా మాట్లాడారన్నారు.

అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన


శంకుస్థాపన చేస్తున్న మంత్రి సీతక్క, ఎంపీ బలరాంనాయక్

గంగారం: మండలంలో సుమారు రూ.40కోట్ల అభివృద్ధి పనులకు బుధవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ఎంపీ పోరిక బలరాం నాయక్ శంకుస్థాపన చేశారు. మండల కేంద్రం నుంచి కామారం వరకు రూ.20కోట్లతో డబుల్ రోడ్డు, కోమట్లగూడెం వద్ద నూతన బ్రిడ్జి నిర్మాణానికి రూ.3.5 కోట్లు, మద్రిగూడెం పెద్దవాగుపై బ్రిడ్జి నిర్మాణానికి రూ.3.60కోట్లు, దొరవారివేంపల్లి రోడ్డు రెన్యువల్‌కు రూ.1.5కోట్లు, వెంకమ్మగుంపు రోడ్డు రెన్యువల్‌కు రూ.80లక్షలు, బర్లగుంపు తారు రోడ్డు రెన్యువల్‌కు రూ.80లక్షలు, కోడిశలమిట్ట గ్రామం నుంచి పందిపంపుల గ్రామం వరకు రోడ్డు నిర్మాణానికి రూ.5.20 కోట్లు, మామిడిగూడెం నుంచి మిర్యాలపెంట గ్రామానికి రూ.1.50 కోట్లతో రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా నారాయణరెడ్డి, కాంగ్రెస్ కొత్తగూడ, గంగారం మండలాల అధ్యక్షులు వజ్జ సారయ్య, జాడి వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరబోయిన మొగిలి ఉన్నారు.

బాధితులకు నిత్యావసరాల పంపిణీ


నెహ్రూసెంటర్: సరుకులు పంపిణీ చేస్తున్న సంఘం సభ్యులు

నెహ్రూసెంటర్: జిల్లా కేంద్రంలోని వికలాంగుల కాలనీలో ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి గుగ్గిళ్ల పీరయ్య ఆధ్వర్యంలో దివ్యాంగులకు నిత్యావసర సరుకులను బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాస్టర్ సామ్యేల్, మల్లెపాక, రత్నంరాజు, సంపత్‌కుమార్, రమేష్‌బాబు పాల్గొన్నారు.

నెల్లికుదురు: మండలంలోని రావిరాల గ్రామంలో బుధవారం వరద బాధితులకు హనుమకొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ కందుకూరి వెంకట్‌రెడ్డి అధ్యక్షతన సామగ్రిని అందించారు. కాగా ఇరాక్ ఆర్మీలో ఉద్యోగం చేస్తున్న నవీన్ దంపతుల పుత్రిక మహన్వి పుట్టిన రోజును పురస్కరించుకుని గ్రామంలోని దుప్పట్లను అందించారు.

మరిపెడ రూరల్: మండలంలోని జిమ్మికుంట తండా గ్రామ పంచాయతీ పరిధిలోని వరద బాధిత అంగన్‌వాడీ టీచర్లకు సీఐటీయూ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధ్యక్షురాలు కుమ్మరికుంట్ల జ్యోతి, సైదులు, ముత్తయ్య పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..

మహబూబాబాద్: లయన్స్ క్లబ్ మానుకోట శాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని హౌజింగ్ బోర్డు కాలనీలో వరద బాధితులకు సుమారు రూ.10లక్షల విలువైన నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ వెంకట్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పది


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న క్లబ్ బాధ్యులు

పెద్దవంగర: ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని లయన్స్ క్లబ్ జిల్లా కేబినెట్ అడ్వైజర్ డాక్టర్ రాజేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో లయన్స్ సేవా తరుణి ఆధ్వర్యంలో 12మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు క్రమశిక్షణ, పట్టుదలతో కూడిన విద్యను అందించి ఉన్నతస్థాయికి ఎదిగేందుకు నిరంతరం కృషి చేస్తున్న ఉపాధ్యాయుల సేవలు ఎప్పటికీ మరువలేనివన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు లక్ష్మీనర్సింహరావు, బుచ్చయ్య, శ్రీనివాస్, విజయ్‌కుమార్, మాధవపెద్ది వాణి, శ్రీదేవి, శారద పాల్గొన్నారు.

కాల్వ పనులు

నెల్లికుదురు: మండలంలోని రావిరాల గ్రామంలో ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు చెరువుల కట్టలు తెగిపోయి పంటలు దెబ్బతిన్నాయి. ఈనేపథ్యంలో రైతులు బుధవారం చెరువులోకి వచ్చే వరదనీరు వృథాగా పోకుండా వరద నీటిని తూముల నుంచి పంటలకు నీరందించే విధంగా జేసీబీతో కాలువ తీయిస్తున్నారు. ఖర్చుల కోసం గ్రామానికి చెందిన శ్రీరాం భద్రమ్మ ముత్తయ్య దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు శ్రీరాం వెంకటేష్, రమేష్, నరేష్, కూతుర్లు గుండా విజయ, కోట ఉమ ఆధ్వర్యంలో రూ.50వేల ఆర్థికసాయం రైతులకు అందించారు.

సంక్షిప్త సమాచారం

వాటర్ ప్లాంట్ పునరుద్ధరణ

మహబూబాబాద్ రూరల్: మండలంలోని ముడుపుగల్లు ప్రాథమిక పాఠశాలలోని మినీ వాటర్ ప్లాంట్ మరమ్మతులకు గురి కాగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తేలుకుంట్ల సునీత బుధవారం రూ.5,700 ఖర్చుచేసి పునరుద్ధరణ చేయించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఇద్దయ్య, విద్యాసాగర్, రమాదేవి, కృష్ణయ్య పాల్గొన్నారు.

వంట నూనెల ధరలు తగ్గించాలి

గార్ల: పెరిగిన వంట నూనెల ధరలు వెంటనే తగ్గించాలని బీఎస్పీ ఇల్లెందు నియోజకవర్గ అధ్యక్షుడు అజ్మీర వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. బుధవారం ఆయన మాట్లాడారు.

జూనియర్ కళాశాలలో స్వచ్ఛభారత్

గార్ల: కలెక్టర్ ఆదేశాల మేరకు గార్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థులు స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించి పరిసరాలు శుభ్రం చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ప్రసాదరావు, ప్రిన్సిపాల్ రాజకుమారి, అధ్యాపకులు చాంప్ల, సత్యనారాయణ, జోగ్యానాయక్, రవీందర్, సోమన్న, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు

కేసముద్రం: కేసముద్రంవిలేజ్ శివారు కోరుకొండపల్లి క్రాస్‌రోడ్డు వద్ద గల రైస్‌మిల్లు నుంచి వచ్చే ధూళీ, పొగతో పంటలు దెబ్బతింటాయని వెంటనే మిల్లుపై చర్య తీసుకోవాలంటూ మండలంలోని భుక్యారాంతండా జీపీకి చెందిన రైతు వాంకుడోతు వెంకన్న బుధవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపాడు.

సీపీఎంకు అవకాశమివ్వాలి

దోర్నకల్: రాబోయే పంచాయతీ ఎన్నికల్లో గొల్లచర్ల గ్రామ సర్పంచ్‌గా సీపీఎం అభ్యర్థికి అవకాశమివ్వాలని పార్టీ నాయకులు గంధసిరి శ్రీనివాస్ కోరారు. బుధవారం గ్రామంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడారు. సీపీఎంకు అవకాశం కల్పిస్తే పాలనలో మార్పు తెస్తామని తెలిపారు. కార్యక్రమంలో వీరలక్ష్మి, ఓదేష్, వెంకట్రాములు పాల్గొన్నారు.

నేడు పార్టీల సమావేశం

కురవి: నేడు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో అన్నిపార్టీల సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వీరబాబు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితా మీద చర్చించి, నాయకుల సలహాలు, సూచనలు, సవరణలు తెలియజేసేందుకు సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం..

తొర్రూరు రూరల్: అనేక కారణాలతో మృతి చెందిన బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని మాజీ మంత్రి దయాకర్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని అమ్మాపురంలో అనారోగ్యంతో మృతి చెందిన కమ్యూనిస్ట్ నాయకుడు చెన్న కృష్ణారెడ్డి, కంఠాయాపాలెంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, జమస్థాపురంలో అనారోగ్యంతో మృతి చెందిన మదన్‌రెడ్డి కుటుంబాలను పరామర్శించారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

గూడూరు: మండలంలోని అయోధ్యపురం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు అమెరికాకు చెందిన ఏపూరి విష్ణువర్ధన్‌రెడ్డి సహకారంతో ఎన్ఎంఎంఎస్ టెస్టు కోసం ముద్రించిన స్టడీ మెటీరియల్‌ను బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వాంకుడోతు గోపినాథ్, ఉపాధ్యాయులు షాహిద్‌అలీ పాల్గొన్నారు.

బంద్ విజయవంతం చేయండి

కొత్తగూడ: కొమురం భీం ఆసీఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలో ఆదివాసీ మహిళపై జరిగిన అఘాయిత్యానికి నిరసనగా ఈనెల 21న తలపెట్టిన రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని తుడుందెబ్బ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు.

ఐక్యంగా ఉంటూనే పోరాటం

తొర్రూరు: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని హిందూ, ముస్లింలు ఐక్యంగా ఉంటూనే దొరల దోపిడీపై పోరాటాలు చేశారని సీపీఐ ఎంఎల్ (ప్రజాపంథా) జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపెల్లి రవి అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలో సాయుధ పోరాట విజయోత్సవాలను నిర్వహించారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

మహబూబాబాద్ రూరల్: పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని, బియ్యం తరలిస్తున్న ఆటోను సీజ్ చేసి, ఒకరిపై కేసు నమోదు చేయగా మరొకరు పరారీలో ఉన్నారు. మహబూబాబాద్ రూరల్ ఎస్సై వి.దీపికరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ రూరల్ జిల్లా చెన్నారావుపేట మండలానికి చెందిన బానోత్ రాజు, నర్సంపేట మండలానికి చెందిన ఎండీ.హైమద్ పాషా ఇద్దరు కలిసి మహబూబాబాద్ చుట్టుపక్కల గ్రామాల్లో పీడీఎస్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు అమ్ముతుంటారు. ఈ క్రమంలో వారు 4.50క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని ఆటోలో తరలిస్తుండగా జమాండ్లపల్లి గ్రామ శివారులో పట్టుకున్నారు. పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని పోలీసుస్టేషన్ తరలించి, ఆటోను సీజ్ చేసి, బానోత్ రాజుపై కేసు నమోదు చేయగా ఎండీ.హైమద్ పాషా పరారీలో ఉన్నట్లు ఎస్సై తెలిపారు.

పాముకాటుతో వ్యక్తి మృతి

తొర్రూరు రూరల్: ప్రమాదవశాత్తు పాముకాటుకు గురై ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండలంలోని దుబ్బతండా శివారు మంగళసాయి తండాలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్సై ఉపేందర్ కథనం ప్రకారం.. తండాకు చెందిన జాటోతు బిచ్చనాయక్(50) అనే వ్యక్తి వ్యవసాయ కూలి పని చేసుకుంటూ తన జీవనాన్ని సాగిస్తుంటాడు. ఈక్రమంలో ఉదయం తన ఇంట్లో పని చేసుకుంటున్న సమయంలో ప్రమాదవశాత్తు పాముకాటు వేసింది. వెంటనే బిచ్చనాయక్‌ను మానుకోట ఏరియా ఆస్పత్రికి తరలించగా, వైద్యం అందిస్తుండగా, పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి కుమారుడు రాకేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి


తొర్రూరు: చెత్తను తొలగిస్తున్న సిబ్బంది

తొర్రూరు: పట్టణాన్ని పరిశుభ్రతగా ఉంచుతూ ఆదర్శవంతంగా తీర్చిదిద్దడంలో ప్రతీ ఒక్కరికి బాధ్యత ఉంటుందని మున్సిపాలిటీ కమిషనర్ శాంతికుమార్ అన్నారు. బుధవారం పట్టణంలోని అన్నారం రోడ్డులో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు.

మహబూబాబాద్: ప్రతీ ఒక్కరు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్ అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక హనుమాన్ బజార్‌లో చెత్తను శుభ్రం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీధర్, గుజ్జు క్రాంతి, కరుణాకర్ పాల్గొన్నారు.